**For Immediate Release**

# ప్రపంచబ్యాంకు

సంప్రదించండి: ప్రపంచబ్యాంకు: న్యూఢిల్లీలో: గీతాంజలీ ఛోప్రా *(91-11) 51479286*
*gchopra@worldbank.org*
వాషింగ్టన్ డిసిలో: కరీనా మనస్సే *(202) 473 1729*
*kmanasseh@worldbank.org*

## భారత దేశంలోని సునామీ పీడిత ప్రాంతాల్లో అత్యవసర పునర్నిర్మాణానికి మద్దతు నీయనున్న ప్రపంచ బ్యాంకు

*ప్రపంచ బ్యాంకు రుణం తమిళనాడు, పాండిచ్చేరిలో గృహ నిర్మాణ మరియు జీవనోపాధి పునరుద్ధరణకు సహాయపడుతుంది*

**వాషింగ్టన్, మే 3, 2005–** డిసెంబర్ 2004లో ఆసియన్ సునామీకి గురైన తమిళనాడు, పాండిచ్చేరిలోని ప్రాంతాలలో పునర్నిర్మాణం, పునరుద్ధరణ చర్యలకు ప్రపంచ బ్యాంకు నుంచి భారత దేశానికి నేడు 465 మిలియన్ డాలర్ల రుణం లభించింది. భారత దేశానికి సునామీ పునరుద్ధరణ చర్యలకు ప్రపంచ బ్యాంకు అందిస్తున్న మొత్తం 528.5 మిలియన్ డాలర్లలో ఇది భాగం.

**అత్యవసర సునామీ పునర్నిర్మాణ ప్రాజెక్టు** పేర అమలు అవుతున్న ఈ ప్రాజెక్టు ద్వారా తమిళనాడు, పాండిచ్చేరిలో దెబ్బతిన్న 1,40,000 ఇళ్లను మరమ్మతు చేయడం లేదా పునర్నిర్మించేందుకు దోహదపడుతుందని అంచనా. ప్రభుత్వ భవనాల నిర్మాణం, మత్స్య పరిశ్రమ, వ్యవసాయ రంగాలలో జీవనోపాధిని తిరిగి కల్పించడం, గృహనిర్మాణ రంగం, తీర ప్రాంత యాజమాన్యంలో సామర్థ్య నిర్మాణానికి ఈ ప్రాజెక్టు సహాయపడుతుంది. ముఖ్యంగా, ఈ ప్రాజెక్టు మళ్లీ దెబ్బతినేందుకు అవకాశమున్న వాటిని పునర్నిర్మించకూడదనే ప్రభుత్వ హామీని దృష్టిలోకి తీసుకుంటుంది.

డిసెంబర్ 26, 2004న రిచర్ స్కేల్‌పై 9.0 నమోదైన భూకంపం నుంచి జరిగిన ఈ సునామీ భారత దేశం, శ్రీలంక, థాయిలాండ్, ఇండోనేషియా, మాల్దీవులతో పాటు పలు దేశాల కోస్తా తీరాలలో తీవ్రమైన నష్టాన్ని కలుగచేసింది. భారత దేశంలో కేంద్ర పాలిత ప్రాంతమైన అండమాన్, నికోబార్ ద్వీపాల తీరాల్లోను, ఆంధ్రప్రదేశ్, కేరళ, తమిళనాడు, పాండిచ్చేరిలలో 2260 కిమీ పొడవునా ప్రధాన భూభాగ తీర ప్రాంతాల్లోను ఈ సునామీ అపార నష్టాన్ని కలుగ చేసింది. ఈ ఉత్పాతం వల్ల దాదాపు 2.7 మిలియన్ల మంది ప్రజలు గురయ్యారు. వీరిలో చేపల పరిశ్రమపై ఆధారపడ్డవారు (80 శాతం) అధికంగా ఉన్నారు. మిగతా వారు వ్యవసాయ రంగంలోను (15 శాతం), చిన్న మరియు మైక్రో సంస్థల్లోను (5 శాతం)ఉన్నారు. ఈ ఉత్పాతం ఇప్పటికే పేదలైన వారి జీవనోపాధిని మరింత తీవ్రంగా దెబ్బతీసింది. కోస్తా ప్రాంతాల్లో నివసించేవారి పరిస్థితిని మరింత విషమింపచేసింది.

*"కోల్పోయిన ప్రాణాలు, ప్రధానంగా పేదల పై పడ్డ సామాజిక, ఆర్థిక ప్రభావాన్ని బట్టి చూస్తే సునామీ వల్ల జరిగిన ఉత్పాతానికి ఎంత మొత్తం డబ్బులు అందించినా, సహాయం చేసినా సరిపోదు,"* అని భారత దేశంలో ప్రపంచ బ్యాంకు కంట్రీ డైరెక్టర్ **మైఖేల్ కార్టర్** అన్నారు. *"యంత్రాంగాలను మళ్లీ వాటి స్థానంలో ఏర్పర్చేందుకు బ్యాంకు భారత ప్రభుత్వం, ఇతర అభివృద్ధి భాగస్వాములతో కలిసి సన్నిహితంగా పనిచేస్తున్నది. మళ్లీ దెబ్బతినే వాటిని పునర్నిర్మించకుండా చేసేలా అభివృద్ధికి అన్ని అంశాలపై ఈ ప్రాజెక్టు దృష్టి సారిస్తుంది".*

ఈ ప్రాజెక్టులో అయిదు విభాగాలున్నాయి:

- **గృహనిర్మాణం** : అవసరమైన మధ్యంతర ఆశ్రయాన్ని కల్పించేందుకు, తాత్కాలిక ఆశ్రయ ప్రాంతాలలో సేవలను మెరుగుపరిచేందుకు, ప్రస్తుత ఇళ్లను మరమ్మతులు చేసి పునర్నిర్మించేందుకు, కొత్త ఇళ్లను నిర్మించేందుకు అవసరమైన సంబంధిత సేవలు, అందుబాటు రహదారులు, అంతర్గత రహదారులు, నీటి సరఫరా, మరుగుదొడ్లు, మురికి కాలవలు, విద్యుదీకరణ, పరిమిత కమ్యూనిటీ మౌలిక సదుపాయాల సౌకర్యాలు, బాధితులైన కుటుంబాల పునరావాసం వంటి కమ్యూనిటీ మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ఈ విభాగం ఆర్థిక సహాయం చేస్తుంది.
- **జీవనోపాధి పునరుద్ధరణ** : ఈ విభాగం బాధితులైన ప్రజల జీవనోపాధిని పునర్నిర్మించేందుకు అవసరమైన కార్యకలాపాలకు ఆర్థిక సహాయం చేస్తుంది. దెబ్బతిన మత్స్య పరిశ్రమకు చెందిన మౌలిక సదుపాయాలు, దెబ్బతిన్న వ్యవసాయ భూములు, పళ్లతోటల భూముల పునరుద్ధరణ, దెబ్బతిన్న మౌలిక సదుపాయాల మరమ్మతుకు ఈ సహాయం లభిస్తుంది.
- **ప్రభుత్వ భవనాలు మరియు ప్రభుత్వపనులు:** ఈ విభాగం దెబ్బతిన్న ఆసుపత్రులు, ప్రజా ఆరోగ్య కేంద్రాలు, ఉప కేంద్రాలు, విద్యుత్ సంస్థలు, తుఫాను ఆశ్రయాలు, ఇతర ప్రభుత్వభవనాల మరమ్మతు, పునర్నిర్మాణం, మెరుగుదల వంటి చిన్న పనులకు ఆర్థిక సహాయం చేస్తుంది. దెబ్బతిన్న నదులు, కాలువల తీరాల పునరుద్ధరణ, తమిళనాడులో మడ అడవుల పెంపకం, ఆశ్రయ ప్రాంతాల ఏర్పాటుకు కూడా మద్దతు నిస్తుంది.
- **సాంకేతిక సహాయం మరియు శిక్షణ:** ఈ విభాగం వివరమైన ప్రాజెక్టు నివేదికల తయారీ, భూ యాజమాన్యం, పునరావాస లేఅవుట్లు, సంబంధిత మౌలిక సదుపాయాల ప్రణాళికలకు సంబంధించిన సేవలను అందించడంతో సహా ఈ గృహపునర్నిర్మాణానికి అవసరమైన సామర్థ్య నిర్మాణం, సాంకేతిక సహాయానికి ఆర్థిక సహాయం చేస్తుంది.
- **అమలుకు మద్దతు:** ఈ విభాగం ఆర్థిక ఆడిట్లు, నాణ్యత హామీ, సాంకేతిక ఆడిట్లు, ప్రాజెక్టుపర్యవేక్షణ, సమీక్ష, నిరంతర సామాజిక, పర్యావరణ ప్రభావ అంచనాలతో సహా ప్రాజెక్టు అమలుతో సంబంధం ఉన్న ప్రాజెక్టు యాజమాన్యం, అదనపు వ్యయాలకు ఆర్థిక సహాయం చేస్తుంది.

“ *ప్రతిపాదిత ప్రాజెక్టులో పలు విభాగాలు పేదలకు నేరుగా సహాయం చేస్తాయి. దీన్ని అభివృద్ధికి సహాయంగా ఉపయోగించుకోవాన్నదే ఈ సహాయం వెనుక ఉన్న ప్రభుత్వ హామీ*” అని ప్రపంచ బ్యాంకులో సీనియర్ పారిశుద్ధ్య విభాగం ఇంజనీర్ **శ్యాంలాల్ సర్కార్** అన్నారు. “బ్యాంకు అన్ని ఏజెన్సీలు, అమలు అంతటా పునర్నిర్మాణ కార్యకలాపాలలో పాల్గొంటున్న ఇతరులతో కలిసిపనిచేసేందుకు కృషి చేస్తుంది. బాధితులైన ప్రజలకు అత్యధిక సహాయం అందేందుకు, కోస్తా ప్రజలు దెబ్బతినే అవకాశాలను పరిష్కరించేందుకు ఈ కృషి జరుపుతుంది.”

మొత్తం ప్రాజెక్టు వ్యయం యుఎస్ 682.8 మిలియన్లు ఉంటుందని అంచనా. ఇందులో ఖర్చులు కూడా ఇమిడి ఉంటాయి. ఇందులో యుఎస్ 465.0 మిలియన్ డాలర్ల మేరకు ఐడిఏ నిధులు అందిస్తుంది. ఇది మొత్తం నిధుల్లో దాదాపు 68 శాతం ఉంటుంది. ఐడిఏ ప్రామాణిక నిబంధనల ప్రకారం 0.75 శాతం సేవల ఫీజు, 35 సంవత్సరాల గడువు కాలం వర్తిస్తుంది. మిగతా మొత్తాన్ని భారత ప్రభుత్వం, తమిళనాడు, పాండిచ్చేరి కలిసి అందిస్తాయి.

ఈ ప్రాజెక్టుతో పాటు ప్రపంచ బ్యాంకు సునామీ వైపరీత్య పునరుద్ధరణ కార్యకలాపాలకు ఆర్థిక సహాయం అందించేందుకు 63.5 మిలియన్ డాలర్ల మేరకు సహాయం అందిస్తుంది. ప్రస్తుతం ఐడిఏ అందిస్తున్న రుణాలు ఆంధ్రప్రదేశ్‌లో (యుఎస్ 40 మిలియన్ డాలర్ల మేరకు) అత్యవసర పునర్నిర్మాణ కార్యకలాపాలకు, కేరళలో (యుఎస్ 10 మిలియన్ డాలర్ల మేరకు) గ్రామీణ నీటి సరఫరాకు ఆర్థిక సహాయాన్ని అందిస్తాయి. తమిళనాడులో రహదారుల రంగంలో అవసరాలు (యుఎస్ 11 మిలియన్ డాలర్లు) ప్రస్తుత ఐబిఆర్‌డి రుణం ద్వారా పాక్షికంగా తీరుతాయి. సునామీ పునర్నిర్మాణా కార్యక్రమం అమలులో భాగంగా కొన్ని కార్యకలాపాలకు 2.5 మిలియన్ డాలర్ల మేరకు ఒక ట్రస్టు ఫండ్ సహాయం చేస్తుంది.

భారత ప్రభుత్వం అండమాన్, నికోబార్ ద్వీపాలలో పునురుద్ధరణ చర్యలకు నిధులను నేరుగా అందజేస్తున్నది.

భారత దేశంలో ప్రపంచ బ్యాంకు కార్యకలాపాలపై మరింత సహాయం కోసం సందర్శించండి:
http://www.worldbank.org.in/

ఈ ప్రాజెక్టుపై మరింత సమాచారం కోసం సందర్శించండి:
http://web.worldbank.org/external/projects/main?pagePK=104231&piPK=73230&theSitePK=40941&menuPK=228424&Projectid=P094513